VISADAANDHRA Phone No: 75501 ఉదయం ★★★ Regd No: 203

విశాలాంధ్ర

దిన పత్రిక 16 పైసలు

	కౌంటర్‌ద్వారా	పోస్టుద్వారా
వెలకు	రు. 4-88	రు. 5-20
3 నెలలకు	14-60	15-60
6 నెలలకు	29-20	31-20
సంవత్సరమునకు	58-40	62-40

ఆదివారం సంచిక 18 పైసలు

సంపుటి 23 సంచిక 227 | విజయవాడ 14-11-73 బుధవారం | 4 పేజీలు 16 పైసలు

704279

మూలు వస్త్రాల ధరల విధానం పునర్వ్యవస్థీకరణ

ప్రభుత్వ పరిశీలన

న్యూఢిల్లీ, నవంబరు 13

మూలు వస్త్రాల ధరల విధానాన్ని పునర్వ్యవస్థీకరించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని నేడు రాజ్యసభలో వాణిజ్య మంత్రి శ్రీ డి. పి. చటోపాధ్యాయ ప్రకటించారు.

దిగుమతి సౌకర్యాల దుర్వినియోగాన్ని అరికట్టే చర్యలు

నిబంధనలను పటిష్టవంతం చేసేందుకు కమిటీ ఏర్పాటు: రాజ్యసభలో వాణిజ్య శాఖామంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 13

గుత్త సంస్థలు దిగుమతి సౌకర్యాలను దుర్వినియోగ పరచటాన్ని నివారించేందుకు ప్రస్తుత నిబంధనలను కట్టుదిట్టం చేసేందుకు తమ మంత్రిత్వశాఖ ఒక కమిటీని నియమించిందని నేడు రాజ్యసభలో వాణిజ్యమంత్రి శ్రీ డి. పి. చటోపాధ్యాయ తెలియచేశారు.

శ్రీ కృష్ణకాంత్ ప్రభృతులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ చటోపాధ్యాయ పై విషయం చెప్పారు. 67 రకాల నున్నిత వస్తువులను గుత్తసంస్థలు దిగుమతి చేసుకోవటాన్ని ప్రభుత్వం నిషేధించిందని ఆయన తెలిపారు. తమ మంత్రిత్వశాఖ నియమించిన కమిటీ, ప్రస్తుత నిబంధనలను కట్టుదిట్టం చేయటంతోపాటు, గుత్తసంస్థలు దిగుమతి చేసుకొనే వాటిలో నిషేధించవలసిన వస్తువుల జాబితాను కూడా సూచిస్తుందని ఆయన చెప్పారు.

దిగుమతి సౌకర్యాలను దుర్వినియోగపరచకుండుటకూగా గతంలో కొంతమందిపై తర్వాతి తీసుకోవటం జరిగిందని ఆయన చెప్పారు.

గుత్త సంస్థలు దిగుమతి చేసుకున్న వస్తువులను బ్లాక్‌మార్కెట్‌లో అమ్ముతున్నాయని వచ్చినవు సభ్యుల మంత్రి దృష్టికి తెచ్చారు.

నూనె అన్వేషణలో విదేశీసంస్థల స్థానం

లోక్‌సభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 13

తీరప్రాంతాల్లో నూనె అన్వేషణ కార్యక్రమాల్లో విదేశీ సంస్థలు కేవలం నూనె కనిక వాయువుల కమిషన్‌కు కంట్రాక్టర్లుగా వుంటాయని నేడు లోక్‌సభలో పెట్రోలియం రసాయనాల శాఖమంత్రి శ్రీ డి. కె. బరువా తెలిపారు.

వివిధ విదేశీసంస్థలతో ప్రస్తుతం సంప్రదింపులు జరుగుతూ వుండడం చేత అంతకంటే వివరాలను తెలపనానికి ఆయన నిరాకరించారు.

బొంబాయికి 120 కిలోమీటర్ల దూరాన వున్న బాసాపూర్ బేసిన్ డ్రిల్లింగ్‌లో కనిక వాయువులు బయటపడ్డాయని తెలిపారు.

ఇంతవరకు డ్రిల్లింగ్ చేయాల్సిన 4500 మీటర్లలో 16వందల మీటర్లుడ్రిల్లింగ్ జరిగిందని అందుకు రు. 4.93 కోట్ల వ్యయమయిందని తెలిపారు.

నూనె విషయంలో ఎంక్వయరీ ఏర్పడిన రాజకీయ పరిస్థితి దృష్ట్యా విదేశీ సంస్థలతో కలసి తీర ప్రాంతాల్లో నూనె అన్వేషణ జరపడం మంచిదిగాదా అని శ్రీ దినేష్‌మోహన్ ప్రశ్నించారు.

తన సొంత నూనె వనరులను పెంచుకోవడం మీదనే దేశ ప్రయోజనాలు ఆధారపడి వున్నాయని శ్రీ బరువా జవాబు చెప్పారు.

శ్రీ ఉండ్రవ్వన్, శ్రీ రామగోపాల్‌రెడ్డి ప్రశ్నకు సమాధానంగా కేరళ, అండమాన్ తూర్పు తీర ప్రాంతాలు నూనె అన్వేషణకు అనుకూలంగా వున్నాయని తెల్పారు.

రైల్వేలపై అదనపు భారం

న్యూఢిల్లీ, నవంబరు 13

వర్తమాన ఆర్థిక సంవత్సరంలో రైల్వేలకు రు. 159 కోట్లు నష్టం వస్తుందని నేడు లోక్‌సభలో డిప్యూటీ రైల్వే మంత్రి శ్రీ మఫీకుర్‌రేషీ తెలియజేశారు.

వేతనసంవత్సరపిపాయల మేరకు రైల్వేలు ప్రధానంగా రు. 110 కోట్లు అదనపు భారాన్ని మోయవలసి వచ్చిన దృష్ట్యా పైన తెలిపిన నష్టం వస్తోందని ఆయన తెలిపారు.

రు. 14 కోట్లు లోకో సిబ్బంది సమ్మెవల్ల నష్టం వచ్చిందని తెలిపారు.

1973-74 సంవత్సరంలో కేంద్రం పెట్టిన రు. 400 కోట్ల కోతలో ప్రణాళిక, ప్రణాళికేతర పథకాలు క్రింద తగ్గించబడిన వ్యయం ద్వారా రైల్వేలకూ రు. 20 కోట్లు వుందని కొన్ని ప్రశ్నలకు సమాధానంగా మంత్రి చెప్పారు.

రైల్వే బోర్డును రద్దుచేసే ప్రతిపాదన ఏదీలేదని కూడా ఆయన తెలిపారు

ఉత్తరప్రదేశ్‌లో ఓటర్ జాబితాలు

ఉత్తరప్రదేశ్ శాసనసభ గడువు 1974 మార్చి 18 [illegible] రాష్ట్రపతి పాలనను త్వరలో [illegible] ఎన్నికలు నేడే లేవని నిర్ణయిస్తే [illegible] జాబితాలు వ్యాప్తి కాగలవని న్యాయశాఖ మంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే నేడు లోక్‌సభలో చెప్పారు.

సోడియం ఫాస్ఫేట్ ఉత్పత్తికి అనుమతి

హిందుస్థాన్ లివర్ లిమిటెడ్ సోడియం ట్రిపాలి ఫాస్ఫేట్ ఉత్పత్తి ప్రారంభించడానికి అనుమతిస్తూ గుత్తసంస్థల నిరోధక కమిషన్ నిర్ణయం చేసిందని లోక్‌సభలో న్యాయశాఖామంత్రి శ్రీ గోఖలే చెప్పారు.

అయితే యీ సమస్యపై కమిషన్‌లో అభిప్రాయభేదాలు వచ్చినదృష్ట్యా కమిషన్ రెండు నివేదికలను ప్రభుత్వానికి అందచేసినట్లు, అందులో ఒకటి మైనారిటీ వర్గానికి చెందిన రిపోర్టు అని తెలిపారు

విదేశీ పెత్తనం క్రింద వున్న యీ రంగానికి సోడియం ఫాస్ఫేట్ ఉత్పత్తి ప్రారంభించడం గుత్తసంస్థల నిరోధక కమిషన్ చేసిన నిర్ణయం వల్ల ఆ రంగానికి గుక్కాది సత్యం మరింతగా పెరిగిపోయే ప్రమాదం ఏర్పడుతుందని వలవుపు సభ్యులు విమర్శించారు.

బిర్లాలకుచెందిన సంపదపన్ను కేసుల పునఃపరిశీలన

న్యూఢిల్లీ, నవంబరు 13

బిర్లా గ్రూపు సంస్థలకు చెందిన వ్యక్తులకు సంబంధించిన 125 సంవత్సరాన్ని కేసులను పునః పరిశీలిస్తున్నట్లు నేడు రాజ్యసభలో ఆర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. ఆర్. గణేశ్ తెలియచేశారు.

మహారి సరోజ్ పురుషోత్తం కవర్తి ప్రశ్నకు సమాధానంచెబుతూ ఈ కేసుల్లో బిర్లా కుటుంబ సభ్యులు, మరికొన్ని బిర్లా కంపనీలకు చెందిన భాగస్తులు వున్నారని ఆయన తెలిపారు.

బ్రహ్మపుత్రబోర్డు ఏర్పాటుకై బిల్లు

బ్రహ్మపుత్ర లోయలో వరదల నిరోధక చర్యలతోగాను బ్రహ్మపుత్ర బోర్డు ఏర్పాటును ప్రభుత్వం ఆమోదించిందని నేడు లోక్‌సభలో ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ కె. సి. పంత్ తెలిపారు

ఇందుకు సంబంధించిన బిల్లుముసాయిదా సిద్ధమౌతున్నదని, యీ పార్లమెంటు సమావేశంలోనే ప్రవేశపెడుతుందని ఆయన తెలిపారు.

పెద్దమ్మోరి జాతరలో పగటివేషాలా?



కాదు; పెట్రోలు ధర పెంపుతో రాజధానిలో మొదలైన జంతు వాహనాలపై ప్రముఖుల పోటీలు

చొక్కారావు ఢిల్లీ పయనం

హైదరాబాద్, నవంబరు 13

రాష్ట్రపతి పాలనత్వపై అధిష్ఠాన వర్గంతో చర్చలు జరుపుటకు మాజీమంత్రి శ్రీ జె. చొక్కారావు నేడు ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు.

నాయకత్వ రంగంలో వున్న అభ్యర్థుల్లో శ్రీ చొక్కారావుకూడా ఒకరు. మరో ఇద్దరు మాజీ ముఖ్యమంత్రులు శ్రీ పి. వి. నరసింహారావు మాజీ మంత్రి శ్రీ జె. వెంకటరావు యింతక్రితమే ఢిల్లీ వెళ్ళివున్నారు.

మరో అభ్యర్థి మాజీ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి ప్రస్తుతం తాను ఢిల్లీ వెళ్ళే కార్యక్రమం లేదని తెలిపారు.

ఇది ఇలా వుండగా, ఆయా అభ్యర్థులను బలపరిచే వారు ఢిల్లీలో జరిగే పరిణామాలను ఎప్పటికప్పుడు తెలుసుకొనడం జరుగుతున్నది

ఇప్పటికే చాలామంది కాంగ్రెస్‌జనం ఢిల్లీకి చేరుకొన్నారు.

శ్రీ పి. వి. నరసింహారావుకు పార్టీలో మెజారిటీ వున్న దృష్ట్యా ఆయనే నాయకత్వంలో కొనసాగాలని ఆయన అనుయాయులు గట్టిగా వాదిస్తూ, ఒకవేళ శ్రీ నరసింహారావును తొలగించాలని అధిష్ఠానవర్గం నిర్ణయించేటట్లయితే, నాయకత్వ సమస్యను పార్టీ నిర్ణయానికే వదిలిపెట్టాలని వారు అంటున్నారు

నాయకత్వ సమస్య మొత్తంమీద అనిశ్చితస్థితిలోనే వుందని ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు

విదేశీ మారకనిల్వలు రు. 41 కోట్లు తగ్గుదల

రాజ్యసభలో శ్రీ చావన్ వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 13

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రారంభం నాటినుండి ఈ నెల 2 వ తేదీవరకు భారత విదేశీమారక నిల్వలు రు. 41 కోట్ల మేరకు తగ్గిపోయాయి.

ఆర్థికమంత్రి శ్రీ వై. బి. చవన్ నేడు రాజ్యసభలో ఈ విషయం ప్రకటించారు. సంవత్సర రెండవ తేదీనాటికి విదేశీమారక నిల్వలు రు. 7 6 కోట్లు వున్నాయని ఆయన చెప్పారు.

అపార ధాన్యాలు, ఎరువులు, క్రూడ్ ఆయిల్ దిగుమతి బిల్లులు పెరుగుదలవల్లవిదేశీ మారక నిల్వలు తగ్గిపోయాయని ఆయన చెప్పారు.

వస్త్రాలపై ఎక్సైజు సుంకం

లోక్‌సభలో సభ్యుల ఆందోళన

న్యూఢిల్లీ, నవంబరు 13

అన్ని రకాల వస్త్రాలపై ఒక శాతం ఎక్సైజ్‌డ్యూటీని విధించాలన్న ప్రభుత్వ ప్రతిపాదనవల్ల నేడు లోక్‌సభలో వలవుపు సభ్యులు ఆందోళనను వెల్లడించారు. దీనివల్ల వస్త్రాల ధరలు పెరిగే అవకాశం వుందని వారు తెలియజేశారు.

టెక్స్‌టైల్స్ కమిటీ సవరణ బిల్లుపై చర్చ సందర్భంగా సభ్యులు పై విధంగా ఆందోళనను వెల్లడించారు వాణిజ్య శాఖ మంత్రి శ్రీ డి. పి. చటోపాధ్యాయ బిల్లును ప్రవేశపెట్టారు. అన్నిరకాలవస్త్రాలు, వస్త్రాలను వుత్పత్తిచేసే యంత్రాలపై ఒకశాతం పన్నును విధించడానికి ఈ బిల్లు ఉద్దేశించబడింది. దీనివల్ల వచ్చే మొత్తాన్ని టెక్స్‌టైల్ కమిటీ అవసరాలకు వినియోగిస్తారు జమ్ము కాశ్మీర్‌కు కూడా టెక్స్‌టైల్స్ శుల్కాన్ని విస్తరించడానికి బిల్లు అవకాశం కల్పిస్తుంది.

మార్క్సిస్టుపార్టీ సభ్యులు శ్రీ బిరేన్‌దత్తా బిల్లుపై చర్చను ప్రారంభిస్తూ తక్కువరకం వస్త్రాలను ఎగుమతిచేయడాన్ని అరికట్టడంలో టెక్స్‌టైల్స్ కమిటీ విఫలమైందని విమర్శించారు. బంగ్లాదేశ్‌కు తక్కువరకం వస్త్రాలను ఎగుమతిచేసినవిషయాన్ని ఆయన ప్రస్తావిస్తూ దీనివల్ల బంగ్లాదేశ్‌లో భారత ప్రతిష్ఠ దెబ్బతిన్నదని చెప్పారు. కమిటీ నివేదికనుప్పి దర్యాప్తు జరపాలని అన్నారు.

కాంగ్రెస్ సభ్యులు శ్రీ యస్. అర్ దామని మాట్లాడుతూ భారతదేశంలో ఉత్పత్తి చేసే టెక్స్‌టైల్ యంత్రాల ప్రమాణాలను పెంచాలని అన్నారు,

కమ్యూనిస్టుపార్టీ సభ్యులు డాక్టర్ రజనీ పేన్ మాట్లాడుతూ వస్త్రాల నరిక్రమ అదనపు భారాన్ని వినియోగదారులపై వేయగూడదని అన్నారు. కమిటీ వ్యవహారాలపై దర్యాప్తు జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు

సుంకాన్ని అర్థభాగానికి తగ్గించాలని సోషలిస్టుపార్టీ నాయకులు శ్రీ మధులిమాయే అన్నారు.

చర్చకు మంత్రి శ్రీ చటోపాధ్యాయ సమాధానం చెబుతూ సుంకంమండి వచ్చే మొత్తం ఆదాయాన్ని దేశంలో వినియోగించే వస్త్రాల, విదేశాలకు ఎగుమతిచేసే వస్త్రాల నాణ్యతను పెంచటానికి వినియోగించటం జరుగుతుందని అన్నారు.

బంగ్లాదేశ్‌కు మరోసారి వస్త్రాలను ఎగుమతి చేసేదనుడు, రెండుసార్లు వాటి నాణ్యతను పరీక్షించటానికి ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ యిచ్చారు.

బిల్లు ఆమోదం

మంత్రి సమాధానం అనంతరం మూజువాణి ఓటు ద్వారా లోక్‌సభ బిల్లును ఆమోదించింది

అవో విమానాలు ఉపసంహరించే ప్రతిపాదనలేదు

రాజ్యసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 13

ఆవ్రో విమానాలను ఉపసంహరించే ప్రతిపాదన ఏదీలేదని పౌర విమానయాన శాఖమంత్రి శ్రీ రాజ్‌బహదూర్ నేడు రాజ్యసభలో చెప్పారు.

ఆవ్రో విమానాలను 30 దేశాలలోని విమాన సంస్థలు ఉపయోగిస్తున్నాయనీ, వాటిని సాంకేతికంగా అభివృద్ధి పరచేందుకు వాటి నిర్వహణ వ్యయం తగ్గించేందుకు నిరంతరాయంగా కృషి జరుగుతూందని వలవుపు ప్రశ్నలకు మంత్రి సమాధానం చెప్పారు.

మార్చి నెలలో ఏతిరాపాడులో జరిగిన ప్రమాదం తర్వాత జరిపిన పరిశీలనలో వైఫల్యాలు సూచించిన లోపం ఒక్కటిమాత్రమే కాదని తేలిందనీ, అయితే ప్రధానమైన ఆ సాంకేతిక లోపాన్ని తొలగించడం జరిగిందనీ చెప్పారు.

ప్రణాళికా సంఘ సమావేశం నేడే

న్యూఢిల్లీ, నవంబరు 13

అయిదవ పంచవర్ష ప్రణాళిక ముసాయిదాకు తుదిరూపం యిచ్చే నిమిత్తం ప్రణాళికా సంఘం ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ అధ్యక్షతన రేపు సమావేశమౌతుంది. ఈ సమావేశం రెండురోజుల పాటు జరుగుతుంది.

గత పదిరోజులుగా ప్రణాళికా సంఘం కేంద్రమంత్రులను సంప్రదించి ముసాయిదాలోని వివిధభాగాలకు తుదిరూపంయిస్తున్నారు.

రేపటి సమావేశంలో ప్రధానమైన అనేక అంశాలు చర్చకు రానున్నాయి ప్రణాళిక వనరుల పేకరణ అభివృద్ధి రేటు తదితరాలపై రేపు చర్చలు జరగవచ్చునని భావిస్తున్నారు.

పిలవనికి కేంద్ర విద్యాశాఖ అధికారి

శ్రీ నూరుల్ హసన్ వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 13

రాజస్థాన్‌లోని పిలనివద్దగల బిర్లాలకు చెందిన శాస్త్రీయసాంకేతిక విద్యాకేంద్రాన్ని కేంద్ర విద్యాశాఖ అధికారి రేపు సందర్శిస్తారని విద్యాశాఖ మంత్రి శ్రీ నూరుల్ హసన్ నేడు రాజ్యసభలో తెలియజేశారు.

ప్రస్తుతం ఈ కేంద్రంలో విద్యార్థులు సమ్మె చేస్తున్నారు. విద్యార్థులు బిర్లాల విద్యాకేంద్రం అధికారులమధ్య చర్చలను ఏర్పాటు చేయడంలో విద్యాశాఖ అధికారి సహాయం చేయగలరని చెప్పారు.

బిర్లాల విద్యాకేంద్రం వ్యవహారాలపై విద్యాశాఖమంత్రి ఒకప్రకటన చేయాలనిన్న నేడురాజ్యసభలో వలవుపు సభ్యుడు డిమాండ్ చేసిన విధంగా ఆయన ప్రకటనచేస్తూ విద్యా సంస్థకు చెందిన విద్యార్థుల బృందం నేటి మధ్యాహ్నం తనను కలుసుకున్నదని చెప్పారు. చర్చలకు సిద్ధంగా వున్నామని విద్యార్థులు తెలియజేశారని, అందుచేత విద్యాశాఖ అధికారిని పంపుతున్నామని అన్నారు.

నవంబరు 7 వ తేదీన విద్యాశాఖ అధికారి విద్యార్థినాయకులతోను, సంస్థ డైరెక్టర్లతోను చర్చలు జరిపారని శ్రీ నూరుల్ హసన్ తెలియజేశారు. అయితే తమ డిమాండ్లను ముందుగా అంగీకరించాలని విద్యార్థులు కోరడంతో సమస్య పరిష్కారానికి విద్యాశాఖ అధికారి చేసిన ప్రయత్నాలు సఫలం కలేదని ఆయన అన్నారు.

రాజ్యసభలో ప్రత్యేకచర్చ నేడే

న్యూఢిల్లీ, నవంబరు 13

పెట్రోలియం ఉత్పత్తుల ధరల పెరుగుదలపై రాజ్యసభలో రేపు ప్రత్యేక చర్చ జరుగుతుంది.

ధార్‌తో ఎస్సార్ చర్చలు

న్యూఢిల్లీ, నవంబర్ 13

పశ్చిమ జర్మనీ ఆర్థిక సహకార శాఖ మంత్రి డాక్టర్ ఎడ్వర్డ్ ఎస్సార్ నేడు ప్రణాళికా శాఖ మంత్రి శ్రీ డి. పి. ధార్‌తో చర్చలు జరిపారు.

అయిదవ సంవత్సర ప్రణాళికలో ప్రాధాన్యతలు, కార్యక్రమాల ప్రాతిపదికగా భారత-పశ్చిమ జర్మనీల మధ్య ఆర్థిక సహకారాన్ని పెంపొందించు కొనటానికి గల అవకాశాలను వారు పరిశీలించారు.

చర్చలలో ప్రణాళికా సంఘం సభ్యులు, శ్రీయుతులు యస్. భగవతి, వి. కృష్ణమూర్తి, యం. యస్ పాతక్ పాల్గొన్నారు.

ఎస్ విలువ తగ్గింపు

టోకియో, నవంబరు 13

ఎస్ విలువను రెండు శాతం తగ్గిస్తున్నట్లు జపాన్ సెంట్రల్ బ్యాంక్ నేడు ప్రకటించింది

కొత్త మారకరేటు ప్రకారం 280 ఎస్‌లు ఒక అమెరికన్ డాలర్‌తో సమానం.

నవంబరు 26 వ తేదీన బ్రెజ్నెవ్ రాక

న్యూఢిల్లీ, నవంబర్ 13

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి లియోనిడ్ బ్రెజ్నెవ్ భారతదేశంలో అయిదురోజులపాటు పర్యటించటానికి నవంబరు 26 వ తేదీన ఇక్కడికి వస్తారని నేడిక్కడి అధికారయుతంగా ప్రకటించారు.

బ్రెజ్నెవ్‌తోపాటు వచ్చేవారిలో సోవియట్ విదేశాంగశాఖమంత్రి అండ్రి గ్రోమికో, వుంటారని ప్రకటించారు.

ఈజిప్ట్ ఇజ్రాయిల్ చర్చల్లో ప్రతిష్టంభన

టెల్ అవీవ్ వైఖరి ఫలితంగా

కైరో, నవంబర్ 13

కైరో, సూయజ్ రోడ్డుపైగల తన పెక్ పోస్టులను బలవంతగా ఇజ్రాయిల్ ఆక్రమించుకోవటంలో అదివారంనాడు కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని అమలుపరచేవిషయంపై ఈజిప్టు, ఇజ్రాయిల్ అధికారులమధ్య జరిగిన సమావేశంలో ప్రతిష్టంభన ఏర్పడినట్లు ఈజిప్టు అధికార పత్రిక అల్-అహ్రామ్ నేడు తెలిపింది. ప్రతిష్టంభనకు దారితీసిన విషయాలను రాయబార కార్యాలయ కార్యదర్శి [illegible] దిండవలికి రావల్సనని తెలియజేసినట్లు కైరో సూయజ్ రోడ్డుపైగల ఐదు పెక్ పోస్టులకు సంబంధించి ఈజిప్టు ఇజ్రాయిల్‌లమధ్య ఏర్పడిన విభేదాలపై వ్యాఖ్యానిస్తూ పై విధంగా తెలియజేసింది.

కైరో సూయజ్ రోడ్డుపైగల ఐదు పెక్ పోస్టులకు సంబంధించి ఈజిప్టు ఇజ్రాయిల్‌లమధ్య ఏర్పడిన విభేదాలపై వ్యాఖ్యానిస్తూ పై విధంగా తెలియజేసింది.

తమిళనాడుచే త్వరలో స్వంత నౌకా కార్పొరేషన్

మద్రాసు, నవంబరు 13

తమిళనాడు ప్రభుత్వం త్వరలో స్వంత నౌకా కార్పొరేషన్‌ను ఏర్పాటుచేయనున్నది. కార్పొరేషన్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వ అనుమతిని రాష్ట్రప్రభుత్వం పొందింది

రాష్ట్ర రవాణాశాఖ మంత్రి శ్రీ యస్. రామచంద్రన్ నేడిక్కడ పత్రికా విలేకరులతో పై విషయాన్ని తెలియజేస్తూ అయిదవ ప్రణాళికలో ఇందుకోసం కోటి రూపాయలు కేటాయిస్తామని అన్నారు. త్వరలో కార్పొరేషన్‌ను రిజిస్టరు చేయిస్తామని. మూడు లేక నాలుగు నెలలలో పనిని ప్రారంభిస్తుందని అన్నారు.

నగరంలో బస్సుల సంఖ్య పెంచే సూచన

పెట్రోలు ధరలు పెరిగిన దృష్ట్యా, రవాణాపై ఏర్పడిన ఒత్తిడిని ఎదుర్కొనే నిమిత్తం నగరంలో బస్సులను పెంచాలని మరిన్ని ఆలోచనలు లైసన్సులు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించినట్లు ఆయన చెప్పారు.

వెంటనే పండ బస్సులు అవసర మౌతాయని అన్నారు.

బొగ్గుగనుల నిర్వహణ పరిశీలనకు కమిటీ

ప్రభుత్వ ప్రతిపాదనలో వున్నటు

రాజ్యసభలో మంత్రి శ్రీ పాయ్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 13

దేశంలో జాతీయం చేయబడిన 750బొగ్గుగనుల నిర్వహణను పరిశీలించేందుకు ఒక కమిటీని నియమించాలని ప్రభుత్వం తలపెట్టిందని నేడు రాజ్యసభలో ఉక్కు, గనుల శాఖమంత్రి శ్రీ టి ఏ. పాయ్ తెలియచేశారు

బొగ్గు పరిశ్రమను పూర్తిగా పునర్వ్యవస్థీకరించడంతోసహా పలు చర్యలు తీసుకొనటం ద్వారా సాధ్యమైనంత త్వరలో బొగ్గు ఉత్పత్తి పెంపు చేయటం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు.

శ్రీమతి సరిత చౌహాన్ ప్రశ్నలకుబొగ్గు కొరతపై ప్రవేశపెట్టిన తీర్మానంపై సభలో చర్చ జరిగింది. చర్చలో పాల్గొంటూ పలువురు సభ్యులు,దేశంలో బొగ్గుకొరత తీవ్రంగా వుందని అన్నారు.

1972 నుంచి బొగ్గు ఉత్పత్తి పెరుగుతున్నదనీ, అయితే, బొగ్గుకు డిమాండ్ కూడా పెరుగుతున్నదనీ, పరిణామంగా డిమాండ్ కనుగుణంగా సరఫరాలు జరగటం లేదని శ్రీ పాయ్ చెప్పారు.

ఈ సంవత్సరం బొగ్గు ఉత్పత్తి ఎనిమిది కోట్ల టన్నులకు చేరుకుంటుందని అంచనా వేయబడింది. 1972-73 లో 7 64 కోట్ల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయబడింది.

బొగ్గు ఉత్పత్తిని, రవాణాను సమన్వయపరచేందుకు తన మంత్రిత్వశాఖ, రైల్వే మంత్రిత్వశాఖ అనేక చర్యలుతీసుకుంటున్నాయని శ్రీ పాయ్ చెప్పారు.

బొగ్గు రవాణా, సంపత్తికి సంబంధించిన సమస్యలను పరిశీలించేందుకు ప్రభుత్వం ఒక పున్నత స్థాయి కమిటీని నియమించింది. చిన్నతరహా పరిశ్రమలకు, గృహ వినియోగదారులకు, యిటుక బట్టీలకు బొగ్గును సరఫరా చేసేందుకు బొగ్గు రవాణాను త్వరితం చేయాలని ఈ కమిటీ నిర్ణయించింది అని ఆయన చెప్పారు.

5 వ ప్రణాళికాంతానికి బొగ్గు ఉత్పత్తిని 14 8 కోట్ల టన్నులకు పెంచేందుకు రు. 1000 కోట్లు అవసరమవుతాయని ఆయన తెలిపారు

బొగ్గుగనుల జాతీయకరణపై వెనుతిరిగే సమస్యే లేదని ఆయన ప్రకటించారు.

విశాలాంధ్ర

1973 నవంబరు 14 బుధవారం

ధరల పెరుగుదలకే దారితీస్తున్న విధానాలు

ఇప్పటికే యింతకుముందెన్నడూ లేనంతగా పెరిగిన ధరలింకా పెరగకుండా చూడటమే ప్రస్తుతం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆర్థికమంత్రి శ్రీ చావన్ లోక్‌సభలో చర్చ సందర్భంగా మరోసారి ప్రకటించారు. 'ఈ విషయమై, ప్రభుత్వాన్ని అభినందిస్తూ ఈ శీతాకాల సమావేశాల తొలిరోజున కమ్యూనిస్టు సభ్యులు శ్రీ యస్. యం. బెనర్జీ ప్రతిపాదించిన వాయిదా తీర్మానంపై జరిగిన చర్చకు శ్రీ చావన్ సమాధానంలోని ప్రధానాంశ మిది.

ధరల పెరుగుదల నరికట్టడానికి తాము తీసుకొనబోయే నిర్దిష్ట చర్య లేమిటో సూచించకుండానే ఈ ఏడాది అనుకూలంగా వున్నదనుకొంటున్న ప్రకృతిపరిస్థితులపైనా, ఫలితంగా వచ్చే అధికోత్పత్తి అంచనాలపైనా ఆధారపడి చేసిన ఆశావహమైన పునరుద్ఘాటన తప్ప ఆర్థికమంత్రి సమాధానంలో చెప్పుకోదగిన కొత్త అంశాలేవీ లేవు. ఈ ఆశాభావమైనా నరికొత్తదేం కాదు. అక్టోబరు 29 న ఉత్తరప్రదేశ్‌లో ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ "అమ్మ, ఇక కష్టరోజులు కతించినట్లే" అని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఇదే ఆశాభావాన్ని వెలిబుచ్చారు. సరిగ్గా పదిరోజులైనా తిరగకముందే పెట్రోల్, కిరోసిన్‌లపై విపరీతమైన ఎక్సైజ్ సుంకం విధిస్తూ మరో ఆర్డినెన్సు రానే వచ్చింది. కనీసం పదిరోజుల్లో పార్లమెంటు ఎలాగూ సమావేశం కానున్నదనే విషయం తెలిసి సాధారణ నియమావళి ప్రకారం పన్నులను విధిస్తూ చట్టం ప్రతిపాదించి ఆమోదం పొందడానికి కూడా ఓపిక లేక హడావుడిగా ఆర్డినెన్స్‌ద్వారా పన్నులు వేసే దొడ్డిదారిని ప్రభుత్వం చేబట్టింది. ఇందువల్ల పెట్రోలియం ఉత్పత్తుల ధరలు మాత్రమేకాక ఇతర నిత్యజీవితావసర వస్తువుల ధరలు కూడా పెరిగి ప్రజల జీవనం మరింత దుర్భరమవుతుందని తెలియదా? నూనె ఉత్పత్తి దేశాలు క్రూడ్ ధరలు పెంచడం మూలంగా తాము ధరలు పెంచక తప్పు లేదనే వాదన తెస్తున్నారు. అలా అయితే ఆ మేరకే పెట్రోల్, కిరోసిన్ ధరలు పెంచకుండా సంపట్లో సడేమియా అని బడ్జెటు లోటును భర్తీ చేయడానికి పరోక్ష పన్నుల రూపేణా ఎక్సైజ్ సుంకాలు పెంచి ప్రజలపై యిబ్బడి, ముబ్బడి ఎందుకు విధించకలసి వచ్చింది? దానికి బదులు వినియోగం తగ్గించడానికి లేదనింగు విధింపుపుకు రాష్ట్రాలు అంగీకరించడం లేదు కనుక అది అనివార్యమనే వాదాన్ని పెట్రోలియంశాఖ మంత్రి శ్రీ బారువా తెస్తున్నారు. ఇందుకు ఎలాంటి ప్రకృతి కారణాలు ప్రతిబంధకం కాదే!

ఉత్పత్తి పెరిగితే ధరలు వాటంతటికవే తగ్గిపోతాయని, అందుకని అధికోత్పత్తికి అంతరాయం కలిగించే సమ్మెలు, చర్యలకు పూనుకోవద్దని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో మాట్లాడుతూ ప్రధాని మరో వాతవాదనే తిరిగి ఏకరువు పెట్టి అలా సహకరించమని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఉత్పత్తి పెరిగితే ధరలు తగ్గడం అనే సాధారణ పెట్టుబడిదారీ ఆర్థిక సూత్రాలకుకూడా అంతుబట్టని సమస్యగా తయారైంది యిప్పుడు మన పరిస్థితి. చెరుకు ఉత్పత్తి, పంచదార ఉత్పత్తి పెరిగింది. చెరకు పండించే రైతులకు పెద్దగా ధరలేం ప్రభుత్వం పెంచలేదు. ఉత్పత్తి పెరిగింది కాబట్టి పంచదారపై కంట్రోలూ అనవసరమని రద్దుచేశారు. అయినా పంచదార ధర ఏమైనాతగ్గిందా? కనీసం పెరగకుండా నిరోధింపబడిందా? లేదన్న వాస్తవాన్ని ప్రభుత్వమూ, రిజర్వు బ్యాంకు నివేదికలే అంగీకరిస్తున్నాయి.

ఉత్పత్తి ఎంతపెరిగినా నిల్వలను స్వాధీనంచేసుకొని పంపిణీ వ్యవస్థనుకూడా ప్రభుత్వం చేపట్టినపుడే ఆ పెరిగిన ఉత్పత్తివలన ప్రయోజనాలు సామాన్య వినిమయదార్లకు చేకూరగల అవకాశం వుంటుంది. అది లేనిదాకా పంపిణీ, మార్కెటు టోకు వ్యాపారులు, దొంగనిల్వదార్లు, బ్లాక్ మార్కెటీర్ల ఆధీనంలో వున్నంతకాలం ప్రజలకు పండినా కరువే; ఎండినా కరువే. ఇదివరలోనూ విరగబడి పంటలు (బంపర్) పండిన సంవత్సరాలు లేకపోలేదు, అప్పుడుకూడా ధరలు తగ్గి ప్రజలకు వెసులుబాటు కలిగించిన జాడే లేదు. పరపతి విషయం వచ్చే సరికి రిజర్వుబ్యాంక్ ఈ దొంగ నిల్వదార్లకీ, బ్లాక్ మార్కెటీర్లకీ, టోకు వ్యాపారులకీ మొగ్గుచూపడం జరుగుతున్నది. గోధుమ టోకువ్యాపారాన్ని బలవంతపు మొక్కుబడిగా తూట్లుపొడిచి అమలుజరిపిన కేంద్ర ప్రభుత్వం బియ్యం విషయంలో అసలుకే ఎసరు పెట్టింది. ఇక పెరిగిన ఉత్పత్తిని, నిల్వలను ఆకట్టుకొని మార్కెటును శాసించే దెవరు? బాగా పండిన సంవత్సరంలో టోకు వ్యాపారం జాతీయం చేసి నిల్వలను నేకరించవలసిన అవసరం మరింతగా వుండగా, సరిగ్గా యిప్పుడే దానికి స్వస్తి చెప్పడం ఏ వర్గ ప్రయోజనాల కొరకు? ఈ విధానాలు ధరలు పెరగడానికే కాక తగ్గడానికి దారితీస్తాయని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నదా?

ఆహార కల్తీల నిరోధక చట్టం సవరణ

ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబరు 12

కల్తీదార్లకు కనికరాలు విధించేందుకు వీలుగా ఆహార కల్తీల నిరోధక చట్టాన్ని సవరించాలని ప్రభుత్వం తలపెట్టింది.

ఆరోగ్య, కుటుంబ నియంత్రణ శాఖ కేంద్రమంత్రి ఎ. కె. కిస్కూ నేడు లోక్‌సభలో ఈ విషయాన్ని ప్రకటించారు.

విజయవాడలో వర్ణాంతర వివాహం

విజయవాడ, నవంబరు 12

కుమారి భానుమతి, శ్రీ సాహెబ్ కుమారులు వర్ణాంతర వివాహం విన్న సాయంత్రం కిలాడి యిక్కడ జరిగింది.

వర్ణాంతర వివాహం చేసుకున్న జరిగే బాసుపురాయి, భారతి కుమార్తె భానుమతి, సాహెబ్‌కుమార్ కొన్ని రోజులనికి చెందినవారు. కొద్దిగాయుల దండలతో జరిగిన యీ వివాహం ఉత్సవానికి శ్రీ గోరా అధ్యక్షత వహించారు. శ్రీమతి హేమలతా అనుగు ప్రభృతులు సోదరభావాన్ని ప్రకటించారు.

మాస్కోకు అరాఫత్

కైరో, నవంబరు 12

సోవియట్ నాయకులతో "అతి ముఖ్యమైన" చర్చలకై పాలస్తీనా విముక్తి ఉద్యమ నాయకుడు యాసర్ అరాఫత్ గత రాత్రి మాస్కో వెళ్ళారు.

ఆయన శనివారమే మాస్కో వెళ్ళాల్సి ఉంది. కానీ ఈజిప్టు అధ్యక్షుడు సాదాత్‌తో చర్చించాలని అరాఫత్ అకస్మాత్తుగా అనుకున్నందువల్ల ప్రయాణంలో జాప్యం జరిగిందని "అల్‌అహ్రామ్" పత్రిక తెలిపింది.

నిన్నే అల్జీరియాలో రాజు ఫైసల్‌తో చర్చించిన తర్వాత అయన నిన్న యిక్కడికి వచ్చారు.

ఎత్నిమానియాపై అంతర్జాతీయ శాంతి మహాసభకు పాలస్తీనా ఉద్యమ ప్రతినిధులను తీసుకువెళ్లిందిగా సాదాత్ అయనను కోరినట్లు అల్జీర్ పరిశీలకులు చెప్పారని ఏ.ఎఫ్.పి. కథనం. ఆ సభలో పాలస్తీనావారు సాక్షాత్కారానికి ఇజ్రాయిల్ తప్ప దాదాపు అన్ని అరబ్ దేశాలూ సుముఖంగా ఉన్నాయని భావించి బయలుదేరుతున్నట్లు ఆ వార్తా సంస్థ రాస్తోంది.

గుత్త వ్యాపారులవల్ల చేపల పరిశ్రమకు ప్రమాదం

కేరళ మంత్రి హెచ్చరిక

కొచ్చిన్, నవంబరు 11

కేరళలో చేపల పరిశ్రమను స్వాధీనం చేయకుండా విదేశీ పెట్టుబడిదారులు, దేశీయ గుత్త వ్యాపారులు చేస్తున్న ప్రయత్నాలను గురించి కేంద్రమంత్రి శ్రీ వసీజాన్ గత రాత్రి ఇక్కడ హెచ్చరించారు.

సముద్ర ఉత్పత్తుల ఎగుమతిదారుల అసోసియేషన్ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ ఈ విధానాలను నిరాకరించకపోతే దేశం పరిశ్రమలో వున్న దాదాపు 200 మంది చిన్న పరిశ్రమ దారులు నామరూపాలు లేకుండా పోతారని, ఇది రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కూడా విషమం అవుతుందని అయన అన్నారు.

ఈ ప్రమాదాన్ని గురించి రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నదని, కేంద్రం దృష్టికి కూడా తీసుకొనిపోవడం జరిగిందని అన్నారు.

కేంద్ర ప్రణాళిక కాలంలో కేరళలో ట్రాలర్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు అవకాశం వున్నదని అయన తెలిపారు.

చర్చలలో పాల్గొనేందుకు పీరియా షరతు

మెమోస్కుడ్, నవంబరు 11

రెండు అగ్రరాజ్యాల ఆత్మరక్షణగాక నిస్సైనికరణలో జరిగే శాంతిచర్చలలో మాత్రమే పీరియా పాల్గొనగలదని నిదానంగా మంత్రి అబ్దుల్ హాలిక్‌ఖద్దాం నేడు ప్రెంచ్ పార్లమెంటు ప్రతినిధివర్గానికి చెప్పారు.

పీరియోతోపాటు యూరప్, ఆఫ్రికాదేశాలు కూడా చర్చలలో పాల్గొనాలని అయనన్నారు.

బ్రెజ్నెవ్-టిటో చర్చలు ప్రారంభం

మాస్కో, నవంబరు 12

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నెవ్, యుగోస్లావియా అధ్యక్షులు టిటోల మధ్య నేడు క్రీమ్‌లో చర్చలు ప్రారంభమైనాయని పిటికా తెలిపింది.

సోవియట్-యుగోస్లావియా మధ్య సంబంధాల అభివృద్ధికి కార్యక్రమాలు, ఇరుదేశాల ప్రయోజనాలకు సంబంధించిన సమస్యలను వారు చర్చించారని ఆ వార్తా సంస్థ తెలియచేసింది.

జవహర్‌లాల్ నెహ్రూ ఫెలోషిప్ అవార్డులు

న్యూఢిల్లీ, నవంబరు 12

1973 సంవత్సరానికి జవహర్ లాల్ నెహ్రూ ఫెలోషిప్ అవార్డులను కాన్పూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో కెమిస్ట్రీ ప్రొఫెసర్ డాక్టర్ యస్. యస్. ఆర్. రావు, బొంబాయికి చెందిన నాటక రచయిత శ్రీ విజయ తెండుల్కార్‌లకు ఇవ్వబడినవి.

జవహర్‌లాల్ నెహ్రూ స్మారకనిధివారు నేడిక్కడ ఒక ప్రకటనలో పై విషయాన్ని తెలిపారు.

వీరికి నెలకు రు. 30 వేల చొప్పున నెలసరి స్టైపండ్, సంవత్సరానికి రు 10 వేల గ్రాంటు ఊపందుకోగా రెండు సంవత్సరాల పాటు యివ్వబడుతుంది.

సేట్ గోవిందదాస్ రికారు

న్యూఢిల్లీ, నవంబరు 12

లోక్‌సభ సభ్యులు శ్రీ సేఠ్‌గోవిందదాస్ కేంద్ర రెజిస్ట్రేషన్‌లో 50 సంవత్సరాల సభ్యత్వాన్ని పరిపూర్ణం చేసి రికార్డు పూర్తిచేయనున్నారు.

భారత రెజిస్ట్రేషన్‌లోని కాక ప్రదేశ రెజిస్ట్రేషన్‌లోనే అయన రికార్డు నమోదై వున్నారు. ప్రదేశ శాసనసభలో మిస్టర్ జస్టిస్ కర్వర్ 50 సంవత్సరాలకు పైగా సభ్యులుగా వున్నారు. అలాగే అయన మధ్యలో రెండుసార్లు సభ్యత్వాన్ని కోల్పోయారు.

77 సంవత్సరాల వయసుగల శ్రీ గోవిందదాస్ 1919 లో తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. రైతుల ప్రతినిధిగా 1923 లో అయన సెంట్రల్ రెజిస్లేటివ్ అసెంబ్లీకి ఎన్నికయ్యారు. ఆ సంవత్సరంలో మదన్‌లాల్ పాకిస్తాన్ నెహ్రూ, పండిత్ మదన్ మోహన్ మాలవీయా, మహమ్మద్ అలీ జిన్నాలు కూడా సెంట్రల్ రెజిస్లేటివ్ అసెంబ్లీకి ఎన్నికయ్యారు.

ఉప్పు సత్యాగ్రహానికిముందు 1923 లో కాంగ్రెస్ వారుకూ రెజిస్లేటర్‌మంచి బయటకు వచ్చినప్పుడు మాత్రమే అయన రెజిస్లేటర్ సభ్యత్వాన్ని కోల్పోయారు. 1931 లో అయన తిరిగి రెజిస్లేటర్‌లో ప్రవేశించారు.

అప్పటినుంచి శ్రీగోవిందదాస్ సెంట్రల్ రెజిస్లేటివ్ అసెంబ్లీ, కాన్‌స్టిట్యుయంట్ అసెంబ్లీ, లోక్‌సభలలో సభ్యునిగా వుంటున్నారు.

బిర్లా సంస్థలో అవకతవకలు

తక్షణ జోక్యానికై శ్రీ యోగీంద్ర హోండా డిమాండ్

జైపూర్, నవంబరు 11

పిలాణీలోగల బిర్లాకు చెందిన టెక్నాలజీ, సైన్స్ కేంద్రం నిర్వహణను ప్రజాతంత్ర యుతం చేసేందుకు తక్షణమే జోక్యం చేసుకోవలసిందిగా కమ్యూనిస్టు శాసనసభ్యులు శ్రీ యోగీంద్రహోండా, రాజస్థాన్ శాసనసభలో సోషలిస్టుపార్టీ గ్రూపు నాయకులు శ్రీ శేదార్‌నాథ్ శర్మ నేడు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

ఈ కేంద్రం నిర్వహణను ప్రజాతంత్ర యుతం చేయవలసిందిగా కోరుతూ విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు.

పిలాణీలో పరిస్థితిని పరిశీలించిన అనంతరం శ్రీయుతులు యోగీంద్రహోండా, కేదార్ నాథ్‌శర్మ నేడిక్కడకు వచ్చారు. వారిద్దరు ఇక్కడి ఒక పత్రికా గోష్ఠిలో ప్రసంగించారు.

విద్యార్థులు ప్రశాంతంగా ఆందోళనను నిర్వహిస్తున్న దృష్ట్యా ఈ కేంద్రం నుంచి పోలీసులను ఉపసంహరించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు కోరారు.

ఈ కేంద్రం నిర్వహణలో లోపాలు నిబ్బందికి, విద్యార్థులకు, ఉద్యోగులకు తగిన ప్రాతినిధ్యం ఇచ్చే విధంగా దాని స్వరూపంలో పూర్తి మార్పులు తీసుకరా వాలని వారు కోరారు.

నిర్వహణను ప్రజాతంత్రయుతం చేసేందుకు ఈ కేంద్రం అధికారులు నిరాకరిస్తే, ఈ కేంద్రం యాజమాన్యాన్ని ప్రభుత్వం తక్షణమే స్వాధీనం చేసుకోవాలని వారు కోరారు.

శ్రీ రేకు అధిష్ఠానవర్గం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 11

ఒరిస్సా కాంగ్రెసులో ఏర్పడిన అంతరంగిక విభేదాలను సరిచేసి, వచ్చే సంవత్సరారంభంలో జరగనున్న రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో పోటీ చెయ్యాడానికి వీలుగా సహకరించవలసిందిగా కాంగ్రెసు అధిష్ఠాన వర్గం శ్రీ నిద్దార్థశంకర్ రేకి, శ్రీ డి. కె. బారువాకు విజ్ఞప్తి చేసింది.

శ్రీమతి ఇందిరాగాంధీ, తదితర కేంద్ర నాయకులతో సంప్రతింపులు జరిపేందుకై ఒరిస్సానుండి యిక్కడకు వచ్చిన పార్టీ నాయకులు, పార్లమెంటు సభ్యులు నేడు సిద్ధార్థశంకర్ రే, డి. కె బారువాలతో సమావేశం అయారు.

కాంగ్రెసుపార్టీకి ప్రజల సహకారం దాపోయిందనై వచ్చే నెలలో ఎన్నికలో ఓటమిపాలు తప్పనిసరిగా రాజకీయ సభ జరపాలని, రోజువారీ సమస్యలపై నిర్వయాలు చేసేందుకై జిల్లా కాంగ్రెసు నాయకులతో సంప్రతింపులు జరిపేందుకు ఎన్నికల నిర్వహణ కమిటీని నెలకొల్పాలనీ నిర్ణయించారు.

ప్రదేశ్ అడ్వైజరీ కమిటీ, జిల్లా అడ్వైజరీ కమిటీలలో ఎక్కువ మందికి ప్రాతినిధ్యం కల్పించేందుకు వీలుగా కొన్ని నిర్మాణాత్మకమైన మార్పులు చేయాలనికూడా వారు అభిప్రాయపడ్డారు.

ఒరిస్సా రాష్ట్రంలోని 13 జిల్లాల రాజకీయ పరిస్థితులు అధ్యయనం చేసేందుకు ఆయా జిల్లాలోని కాంగ్రెసు నాయకులను, కార్యకర్తలను కలుసుకొనేందుకై రే, బారువా ఉత్కలయాత్ర ఆయా జిల్లాలలో పర్యటనజరుపుతారు.

కొచ్చిన్ నౌకానిర్మాణ కేంద్రంలో తొలినౌక

రవాణా మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 12

కొచ్చిన్ నౌకానిర్మాణ కేంద్రంలో నిర్మించిన తొలి నౌకను 1974 సెప్టెంబరులో "కిరీ" ఏర్పాటు చేయబడుతుందని నౌకా రవాణా మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠీ నేడు ప్రశ్నోత్తరాల సమయంలో లోక్‌సభలో చెప్పారు.

మొదటి నౌక నిర్మించడానికి 90 నెలలు పడుతుందని శ్రీ సి. జనార్దనన్ ప్రశ్నకు త్రిపాఠీ సమాధానం చెప్పారు.

పబ్లిక్-ఎకౌంట్స్ కమిటీ నివేదిక సమర్పించిన నెలనే, రెండు కొత్త నౌకా నిర్మాణ కేంద్రాలు ఏర్పాటు నెలకొల్పేదీర్నయం తీసుకొనబడి, కొచ్చిన్ రవాణా శాఖ స్టేట్‌మంత్రి శ్రీ పి. కె. థాలు ముందు తెలిపారు.

త్వరలోనే నివేదిక అందచేయబడుతుందని అయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఇండియన్ ఎయిర్‌లైన్స్ సిబ్బంది ఆందోళన

కొనసాగింపు

న్యూఢిల్లీ, నవంబరు 13

ఇండియన్ ఎయిర్ లైన్స్‌కు చెందిన టెక్నీషియన్, నాన్ టెక్నీషియన్ సిబ్బంది ఆందోళనవల్ల నేడు రెండవరోజు ఢిల్లీ, బొంబాయి కలకత్తాల నుంచి బయలుదేరవలసిన విమానాలు ఒకగంట ఆలస్యంగా బయలుదేరాయి.

అయితే మద్రాసు నుంచి బయలుదేరవలసిన విమానాలు దాదాపు మామూలు వేళకు ప్రకారమే బయలు దేరాయి.

వివిధ కేంద్రాల్లో విమానయానాలకు అంతరాయం

న్యూఢిల్లీ, నవంబరు 12

వేతన వర్తకి మార్పుపై ఇండియన్ ఎయిర్‌లైన్స్ సేనేటిపెంటు, సాంకేతిక తదితర సిబ్బంది మధ్య వివాదం రావడంతో కొన్ని కేంద్రాల విమానయానాల్లో జాప్యం జరిగింది.

ఉదయంనుండి అనుకూలో కొచ్చిన కొత్త నిష్పత్తివర్తకి పాటించడానికి మేనేజ్‌మెంట్‌కు నిర్ణయంలో ఉంది. ఇతనెక్కడ తగ్గేదిలేదు' అని ఇండియన్‌ఎయిర్‌లైన్స్ చైర్మన్ మార్టిన్ పి. సి. లాల్ సాయంత్రం వేళ కలవారితో అన్నారు.

విమానయానాల మరింత దెబ్బతినకుండా యిదే నేటి రాత్రి యిక్కడికి అందిన మాత సమాచారమున్నాయి. కొత్త వర్తకి సంస్థలోని ఉద్యోగులు, ఇంజనీర్లు, సాంకేతిక నిపుణుల సంఘాలు మూడూ తృతీయ మేనేజ్‌మెంటుకు సమ్మె నోటీసిచ్చింది. కొత్త వర్తకి పాటించరాదని యూనియన్ సభ్యులకు తెలిపింది.

సాధారణంగా ఉదయంనిష్టలో 50 మంది ఉద్యోగులంటారు. కాని కొత్తవర్తకిలో 29 మందిని మాత్రమే నియమించడం జరిగిందని ఉద్యోగుల ప్రతినిధి చెప్పారు.

కొత్త వర్తకివల్ల తమ ఏడాది ఓవర్‌టైమ్ బిల్లులగ్గి రు. 4 కోట్ల ఆదా జరుగుతుందని ఏ. వి. లాల్ అన్నారు. 26 వ తేదీనుండి సమ్మె చేయనున్న ఉద్యోగుల యూనియన్‌లో 11 వేలమంది సభ్యులున్నారు.

ఉదయం కలకత్తానుండి బయలుదేరిన 25 ప్రయాణాలలో నేడు 2 మాత్రమే జరిగాయి. ఢిల్లీ నుండి ప్రయాణాలలో జాప్యంజరిగింది. బొంబాయి ఉద్యోగులు పాతపద్ధతి సమయాలను పాటించగా మద్రాసులో కొత్త సమయాలను పాటించారు.

'శాంతి సంపదింపుల తేదీ నిర్ణయం కిసింగర్ తెలపాలి'

గోల్డామీర్ వెల్లడి

టెల్‌అవీవ్, నవంబరు 13

ఇజ్రాయిల్ ప్రధాన మంత్రి యూరప్ దేశాల సోషలిస్టు నాయకుల్ని కలుసుకొని గత రాత్రి తిరిగి వచ్చారు.

ఈజిప్టు, ఇజ్రాయిల్ శాంతి సంప్రదింపులు ఎప్పుడు ప్రారంభమయ్యే విషయమై అమెరికా విదేశాంగమంత్రి కిసింగర్ నుండి వచ్చే సమాచారం కొరకు యావదు యావత్తుప్రపంచం ఎదురుచూస్తోందని ఆమె తెలిపారు.

అయితే కిసింగర్ ఆ విషయాన్ని తప్పకుండా తెలియచేయగలరని, అప్పుడు ఆలోచించవచ్చునని, ఇప్పటికి రిపబ్లికన్ పెద్దధ్యాంలేదని ఆమె అన్నారు.

యుద్ధవైదీలమార్పిడి విషయమై ప్రస్తుతం గా ఇది అసలు కీలకమైనసమస్య, తక్షణమే అతి త్వరలో మన వైదీలను విడుదల చేస్తుందని ఆశిస్తున్నానని అన్నారు.

ఇజ్రాయిల్‌కో అమెరికా రక్షణ పరికరాలు అవసరాలను ప్రస్తావించగా ఇది మొదటి సారే నేనువింటున్నాను అని ఆమె అన్నారు.

హైదరాబాద్ గ్రంథాలయ సంస్థ నిర్ణయం

హైదరాబాద్, నవంబరు 12

ఈనెల 14 నుంచి 20 వ తేదీ వరకు జరుగనున్న జాతీయ గ్రంథాలయ వారోత్సవ సందర్భంగా దీర్ఘకాలంగా పుస్తకాలు తిరిగి యివ్వనివారికి ఎదిరించే పెనాల్టీలను రద్దు చేయాలని హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ నిర్ణయించింది.

ఈ వారోత్సవం ముగిసేలోపుగా పుస్తకాలు తిరిగి యిచ్చేవారు పెనాల్టీ లేకుండా యివ్వవచ్చు. ఇంటసగరాలలో ఈ సంస్థకు గల 32 బ్రాంచీలలోనూ ఈ సౌకర్యం కల్పించబడింది. ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకొనవలసిందిగా కోరబడింది.

ఇజ్రాయిల్‌చే కాల్పుల విరమణ ఉల్లంఘన. సిరియా రాయబారి వెల్లడి

బరాస, నవంబరు 13

కాల్పుల విరమణ ఒప్పందం తీర్మానం ఆమోదించిన తరువాత హర్మాన్ పర్వత ప్రాంతంలో బాలా గ్రామాలను ఇజ్రాయిల్ ఆక్రమించిందని సిరియా ఆరోపించినట్లు డి. పి. ఎ వార్తా సంస్థ తెలిపింది.

ఐ.రా.స ప్రధాన కార్యదర్శి వాల్డ్‌హీమకు ఐ. రా. స లోని సిరియా రాయబారి హస్సాంకెలాని వ్రాసిన లేఖలో హోర్మన్ పర్వత సాదాల్ క్రింపనున్న హదర్, జబ్బత, అల్ - షాన్ బ్యూట్జిన్ గ్రామాలను ఇజ్రాయిల్ ఆక్రమించిందని తెలిపారు.

భద్రతా సమితి కాల్పుల విరమణ తీర్మానాలను తరచు ఇజ్రాయిల్ ఉల్లంఘించడం ద్వారా ఉద్రిక్త పరిస్థితిని సృష్టిస్తుందని, భద్రతాసమితి ఇజ్రాయిల్‌ను అదుపులో పెట్టగలిగితే పూనుకోవాలని ఆ లేఖలో పేర్కొన్నారు.

భద్రతాసమితి తీర్మానాలను ఇజ్రాయిల్ అమలుపరచనందువల్ల సిరియా ఆశిస్తున్నదని అయన తెలిపారు.

అయిల్ కంపెనీల కొత్త పథకాలు

మద్రాసు, నవంబరు 13

పెట్రోలు కొనుగోలుకు డీలర్లు నిరాకరించినందువల్ల ఏర్పడిన స్థితి నెదుర్కొనేందుకు అయిల్ కంపెనీలు కొత్త పథకాలు రూపొందిస్తున్నాయని తెలుస్తోంది.

తమకు ఎక్కువ కమిషన్ కావాలని డీలర్లు డిమాండ్ చేస్తున్నారు. ఈ రోజు మరిన్ని పెట్రోలు బంకులలో "నిల్వ లేదు" అన్న బోర్డులు తగిలించారు. కాని కొన్ని బంకులను తెరచి వుంచేందుకు అయిల్ కంపెనీలు యత్నిస్తున్నాయి.

కంపెనీలముందే నూనె కొనకూడదని జిల్లాలలోని డీలర్లు కూడా నిర్ణయించినట్లు డీలర్ల సంఘ ప్రతినిధివెల్లడించారు. శుక్రవారం ఢిల్లీలో కేంద్ర పెట్రోలియం మంత్రి శ్రీ బారువాసహ, ఇతర అధికారులను కలుసుకోవాలని డీలర్లు అనుకుంటున్నారు.

తమ ప్రత్యక్ష అధినాయకత్వంలో ఉన్న బంకుల నుండి పెట్రోలు అమ్మకం సాగిస్తామని నూనె కంపెనీ ప్రతినిధి చెప్పారు.

దొంగవ్యాపారులకు కంటకతలం

సోవియట్ పరిస్థితిని వివరిస్తూ శ్రీ గజ్జెల మల్లారెడి ప్రసంగం

కడప, నవంబరు 13

వడ్డీ వ్యాపారులు, దొంగ వ్యాపారస్తులు సోవియట్ దేశాన్ని దర్శిస్తే అక్కడ రెండు గంటలు కూడా వుండలేరని, కారణం వారి లాభ దృష్టిని అక్కడుండే జాతీయ కరణం అక్కడ లేదని దీని మూలాన అక్కడ కనీ వింకనని, తమ నెత్తి కి న యిక్కడే అట్టే అదు విప్లవ వారోత్సవ సందర్భంగా కడప నగరంలో ప్రారంభించిన సభలో రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ గజ్జెల మల్లారెడ్డి తమ సోవియట్ పర్యటన అనుభవాలను వెల్లడించారు.

శ్రీ అంబటి నరసింహం మాట్లాడుతూ, ప్రపంచంలో నిజంగా అభివృద్ధి అంటూ ఏదైనా వుందంటే, అది సోవియట్ దేశమే నని చెప్పవచ్చున్నాడు.

కమ్యూనిస్టులు హింసాకాండలు కాదనీ, శాంతి కాముకులనీ, సోవియట్ యూనియన్ పర్యటించిన ప్రతినిధి వివరిస్తున్నదనీ, ఆ దేశంలో కార్మికవర్గ నియంతృత్వ ప్రభుత్వం క్రమశిక్షణతో కూడిన జీవనవిధానానికి దారితీస్తూ ప్రజలకు అన్ని సౌకర్యాలు సమకూరుస్తూ దేశప్రగతిని సాధించుకుంటున్నదనీ, అలాంటి వ్యవస్థ అభివృద్ధిచేయమనీ చెప్పాల్సిన్నాడు.

శ్రీ గజ్జెల మల్లారెడ్డి మాట్లాడుతూ ఇలా అన్నారు :

సోవియట్ ప్రదానమైన భాషా సమస్యను కొండాలోనే పరిష్కరించింది. ఆ దేశంలోని అన్ని భాషలను రాజభాషలుగా ప్రకటించింది. ప్రాంతీయ భాషలను ఆ స్థాయికి అభివృద్ధి చేసింది. కాని మన భారతదేశంలో ఈ సమస్య ఇంకా గడియలేగానే వుండి పోయింది వారి భాషా సమస్యను పరిష్కరించుకొనుటయేకాక, ఇతర దేశాల భాషలను కూడా ఎక్కువగా మన హిందీని అభ్యసిస్తున్నారు.

కాని మనదేశానికి స్వతంత్రంవచ్చి పాతిక సంవత్సరాలు పైబడినా ఇంకా పరాయిభాష ఆంగ్లమే వుండాలంటున్నారు, మనవాడు సోవియట్ యూనియన్‌కు పోయినప్పుడు కూడా ఆంగ్లంలోనే మాట్లాడుతున్నారట. వాడు మన్ను మీ దేశంలోఅందరూ ఇంగ్లీషే మాట్లాడుతారా అని ప్రశ్నించాడు. అంత దుస్థితిలో వుంది మనదేశం.

ఆరోగ్యంపట్ల అత్యంత శ్రద్ధనష్టలు తనపరచేది సోవియట్ దేశం అంటు రోగాల్ని పూర్తిగా నిర్మూలించారు. ఒక రోగిని, నమూనాలేని, పూర్తిస్వస్థత చేకూరే వరకూ హాస్పిటల్ దాటి పోనివ్వడు. రోగి ప్రక్కన అందుకుల నెవ్వరినీ రానివ్వడు.

మని నైపుణ్యాన్నిబట్టి వేతనంవుంటుంది. అదు చేసుకుంటి పక్కుడ్డ ఆటమాటకేసేసే మేనేజరుకు, అటే ప్యాక్టరీలో వున్న మెకానిక్‌కి కంటే తక్కువ జీతం వుంటుంది. ఎక్కువ వేతనాలు పెట్టి కంపనీలో పర్గమ: కవులు, రచయితలు, పైంటిస్టులు, కళాకారులు

వివాహ వ్యవస్థలో వారికి కొన్ని ప్రాచీనమైన కట్టుబాట్లు యింకా మిగిలే వున్నాయి వారసీయ కట్టుబాట్లు కొన్ని వారికి వున్నాయి. అయితే వివాహం పొరపాటు వుంది

ఉజ్బెకిస్తాన్, తజకిస్తాన్ అంటే ప్రాంతాల్లో నూటికి నూరుమంది ముస్లిములు. అత్యంత పూర్వపు విజ్ఞానాతం దాలా స్వల్పం. ఇక్కడు ప్రజాస్వామ్యమైన అభివృద్ధి పరిపాలనాను. కా స్కెంట్ యూనివర్శిటీ వెలసింది.

కానీ అతివాదులు, ఎక్కువ కడుపులోస్తే ఎక్కువ దారిద్ర్యములంటే, విప్లవం త్వరగా వస్తుందని ఆశిస్తున్నారు. ఈ పరిస్థితి దోపిడీదార్లు పరిణత జనులంటుంటా కారణానికి దారి తీస్తుంది. ప్రజలు చైతన్యవంతులుకావాలి. నిజంగా భారతదేశంలో సోషలిజ మొస్తే, పనం సోవియట్ కంటే త్వరగా ముందుకు పోగలము - దానికోసం మనం అప్రమత్తం కావాలి" అని ముగించాడు. శ్రీ పై. సి. వి. రెడ్డి వందన సమర్పణతో సభ ముగిసింది.

అల్ మాస్ పేటలో

కడప పట్టణంలోని అల్‌మాస్‌పేటలో కమ్యూనిస్టు శాఖ ఆధ్వర్యాన ఈ నెల 8 వ విప్లవ దినోత్సవం జరిగింది. శాఖా కార్యదర్శి శ్రీ నాగిరెడ్డి ఎర్ర జెండా ఎగురవేశారు.

అగడిలో శాఖ కార్యకర్తలు ఎర్రజెండా ఎగురవేశారు. అనేకమంది పేది కార్మికులు యీ అత్సవలలో పాల్గొన్నారు.

అల్‌మాస్ పేటలో శ్రీ యస్. తుళ్ళూరు రెడ్డి అధ్యక్షతన జరిగిన సభకూడా జరిగింది. పట్టణ సమితి కార్యదర్శి శ్రీ యం. రంగారావు, జిల్లా కమ్యూనిస్టు నాయకుడు శ్రీ యస్. శంకరారెడ్డి ప్రసంగించారు.

విజయనగరంలో 125 శాంపిల్స్ కల్తీ. అనుమానంప

ధరలు పెరగకుండా ప్రభుత్వం చర్యలు

కాయిదాతీర్మానంపై చర్చకు సమాధానమిస్తూ లోక్‌సభలో ఆర్థికమంత్రి శ్రీ చావన్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 12

ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన లక్ష్యం ఉత్పత్తి పెరగడం ధరలు పెరగకుండా చూడటమేనని ఆర్థికమంత్రి శ్రీ వై. బి. చావన్ నేడు లోక్‌సభలో తెలియచేశారు.

శ్రీ యస్. యం. చెట్టీ అయిదాన్యాలపై నాలుగున్నర గంటలపాటు జరిగిన చర్చకు సమాధానమిస్తూ లాయన్న పై విధంగా ప్రకటించారు.

ప్రభుత్వం తీసుకున్న వివిధ తత్వాల ఫలితంగా ప్రస్తుత పరిస్థితిపట్ల ఆందోళన తగ్గి, ధోరణి విశ్వాసపూరిత పైకి తిరిగి చేపట్టడానికి అవకాశం లేదనే ఆశిస్తాయనికి తావు పడ్డానన్నారు.

"అయితే అనవసరంగా పరిస్థితి అదుపు తప్పిందని చెప్పడమనేదేమీ లేదు. ప్రస్తుత పరిస్థితిలో కొంత మెరుగుదల వున్నప్పటికీ రాబోయే కాలంలో మరింతగా మెరుగవుతుంది" అని చెప్పారు.

నియంత్రణ, గోదాములు, నూనె విత్తనాలు మొదలయిన నిత్య తప్పనిసరి వస్తువుల ధరలు ఊరేరక తగ్గుతూ స్థిరీకరణ కూడ అవుతున్నట్లు కనిపిస్తున్నదన్నారు.

ప్రతిపక్ష సభ్యుడు అళ్ళగిరిరాజుపై శ్రీ చావన్ తమ ప్రకటనలన్నీ కాగితాలన్నా ఆకలిదప్పుల నివారణ ధరను పెంచాలని కోరిన కొందరు సభ్యులు యీ వస్తువుల ధరలు పెరగటం వల్ల ఏర్పాటు చేస్తున్నారని అన్నారు.

ఈ విషయంలో ఎన్నడూ ఇంతగా ఆందోళన పడలేదని శ్రీ యస్. ఎం. బెనర్జీ నేడు లోక్‌సభలో అభిప్రాయం చేశారు.

కాయిదా తీర్మానం ప్రవేశపెడుతూ స్పీకరు మాట్లాడుతూ: "ఇప్పుడు వాజ్‌పాయ్ ఎక్కడుండేవాడు. ఆయన మొరార్జీగారు ఏం చేస్తారోయని" అని అన్నట్లుగా అన్నారు.

ఆ తప్పిదానికు ఉండకపోతే ఇప్పటి సంక్షోభానికి సభ్యులు శ్రీ వీరేంద్ర పాటిల్ అన్నారు: "అందరూ ఆందోళనపడిన ఏమగెక్కి వచ్చేస్తానని చెప్తున్నా." అని అన్నారు.

ఏమగెక్కి వచ్చేస్తా!

న్యూఢిల్లీ, నవంబరు 12

ఇందిరాగాంధీ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీ దేవరాజ్ అర్స్ పై ఆరోపణలు చేస్తూ తీర్మానాన్ని శుక్రవారం సభ్యులు శ్రీ యస్. ఎం. బెనర్జీ నేడు లోక్‌సభలో అభ్యంతరం చేశారు.

కాయిదా తీర్మానం ప్రవేశపెడుతూ స్పీకరు మాట్లాడుతూ: "ఇప్పుడు వాజ్‌పాయ్ ఎక్కడుండేవాడు. ఆయన మొరార్జీగారు ఏం చేస్తారోయని" అని అన్నట్లుగా అన్నారు.

ఆ తప్పిదానికు ఉండకపోతే వివిధ సంక్షోభానికి సభ్యులు శ్రీ వీరేంద్ర పాటిల్ అన్నారు: "అందరూ ఆందోళనపడిన ఏమగెక్కి వచ్చేస్తానని చెప్తున్నా." అని అన్నారు.

గోదావరిలో ముంగిరి ముంగురు మరణం

హైదరాబాద్, నవంబర్ 12

కార్తీక పూర్ణిమ పండుగ సందర్భంగా 10 వ తేదీ వుదయం ఖమ్మంజిల్లా సింగరేణి ఎస్టేట్ మానేజరు శ్రీ పద్మారావు, ఆయన భార్య, ముగ్గురు పిల్లలతో గోదావరినది స్నానానికు వెళ్ళారు. స్నానం చేస్తుండగా ఆరవ కుమార్తె అరోకమ (11 సంవత్సరాలు) కెరటాలు నదిలోకి లాక్కుపోయాయి.

